Updated March 14, 2022 Telugu
DOH 820-131

# కొవిడ్-19 సమయంలో మాస్క్ మార్గదర్శకాలు

## మార్చి 14, 2022 నాటి మార్పుల సారాంశం

- సెక్రటరీ ఆఫ్ హెల్త్ వారి మాస్క్ ఆదేశాలు (ఇంగ్లీష్ మాత్రమే) మరియు గవర్నర్ ప్రకటన (ఇంగ్లీష్ మాత్రమే) కు అనుగుణంగా మార్పులను అప్‌డేట్ చేశారు.

## ఉపోద్ఘాతం

మీరు మాస్క్‌ని ధరించినప్పుడు, మీరు మిమ్మల్ని అదేవిధంగా మీ చుట్టూ ఉండేవారిని సంరక్షించడానికి సాయపడుతున్నారు. ఈ మహమ్మారికి ప్రతిస్పందనగా, మాస్క్ ధరించడం వల్ల ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తి కొవిడ్-19 వ్యాప్తిని గణనీయంగా తగ్గించవచ్చని, అలానే, ప్రాణాలను కాపాడటం, వ్యాపార సంస్థలను సురక్షితంగా మరియు తెలివిగా తెరిచి ఉంచడానికి సాయపడే సమయాలు మరియు ప్రదేశాలు ఉన్నాయని మేం తెలుసుకున్నాం. వ్యాక్సిన్‌లపై అప్ టూ డేట్‌గా ఉండటం, మాస్క్‌లు ధరించడం వంటి అంచెలవారీ నివారణ వ్యూహాలు తీవ్రమైన అస్వస్థతను నివారించడంలో సాయపడతాయి, మరిముఖ్యంగా వ్యాప్తి స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు- ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై ఒత్తిడి సంభావ్యతను తగ్గిస్తాయి.

Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) ప్రకారంగా, కొన్ని మాస్క్‌లు మరియు రెస్పిరేటర్‌లు ఇతరవాటికంటే అధిక స్థాయిల్లో సంరక్షణను అందిస్తాయి, కొన్నింటిని తట్టుకోవడం కష్టంగా ఉండవచ్చు లేదా స్థిరంగా ధరించలేకపోవచ్చు. మీకు బాగా సౌకర్యవంతంగా ఉండే, మంచి సంరక్షణను అందించే బాగా ఫిట్ అయ్యే మాస్క్‌ని లేదా రెస్పిరేటర్‌ని సరిగ్గా ధరించడం ముఖ్యం. మాస్క్‌లు మరియు రెస్పిరేటర్‌ల రకాలపై మరింత సమాచారాన్ని CDC వెబ్‌సైట్‌పై కనుగొనవచ్చు.

అభివృద్ధి, ప్రవర్తనా లేదా వైద్య పరిస్థితుల వల్ల మాస్క్ ధరించకుండా నిరోధించబడే వ్యక్తులు వస్త్రంతో చేసిన ఫేస్ షీల్డ్‌ని ఉపయోగించవచ్చు. బాగా ఫిట్ అయ్యే మాస్క్‌ని తట్టుకోలేకపోతే చైల్డ్ కేర్, డే క్యాంప్ మరియు K-12 సెట్టింగ్‌ల్లో ఉండే పిల్లలతో సహా; వస్త్రంతో చేసిన ఫేస్ షీల్డ్‌లను కూడా ఉపయోగించవచ్చు. K-12 స్కూల్స్, చైల్డ్ కేర్, ఎర్లీ లెర్నింగ్, యూత్ డెవలప్‌మెంట్, మరియు డే కేర్ ప్రోగ్రామ్‌లు (తెలుగు) కొరకు మాస్కింగ్ సమాచారం కొరకు Department of Health (DOH, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్)ని చూడండి. దీనికి అదనంగా, మరింత సమాచారం కొరకు CDC యొక్క నిర్ధిష్ట గ్రూపులకు చెందిన వ్యక్తుల కొరకు పరిగణనలు సెక్షన్‌ను చూడండి. ఉచ్ఛ్వాస వాల్వ్‌లు లేదా వెంట్‌లు, లేదా సింగిల్ లేయర్ బందానాలు మరియు గైటర్‌లతో మాస్క్‌లను ఉపయోగాన్ని DOH సిఫారసు చేయడం లేదు.

పనిప్రదేశంలో, నిర్ధిష్ట రకాలైన మాస్క్‌లు లేదా రెస్పిరేటర్‌లు అవసరం కావొచ్చు. వాల్వ్‌లతో ఉండే ఉచ్ఛ్వాస వాల్వ్‌లను Washington State Department of Health (DOH, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్) మరియు Washington State Department of Labor & Industries (L&I, వాషింగ్టన్ లేబర్ అండ్ ఇండస్ట్రీస్) (ఇంగ్లీష్ మాత్రమే) ద్వారా పబ్లిష్ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉపయోగించవచ్చు.

తరచుగా అడిగే ప్రశ్నల జాబితా కొరకు దయచేసి మాస్క్‌లపై DOH వెబ్‌పేజీలను (ఇంగ్లీష్ మాత్రమే) సందర్శించండి.

## ప్రస్తుత ఆజ్ఞలు మరియు ఆరోగ్య ఆదేశాలు

ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాలు దిగువ పేర్కొన్న వాటితో సహా నిర్ధిష్ట సెట్టింగ్‌ల్లో మాస్క్‌లు ధరించాల్సిన అవసరం ఉన్న వ్యక్తులను దిగువన జాబితా చేసింది:

- హెల్త్‌కేర్ సెట్టింగ్‌లు
- కరెక్షనల్ మరియు జైలు ఫెసిలిటీస్ (వయోజన ఖైదీలు మరియు జైళ్లు)
- ప్రజా రవాణా (ఇంగ్లీష్ మాత్రమే)

## Washington State Department of Health(వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్) ఆర్డర్

Secretary of Health Mask Order (సెక్రటరీ ఆఫ్ హెల్త్ మాస్క్ ఆదేశాలు) (ఇంగ్లీష్ మాత్రమే) ప్రకారంగా వాషింగ్టన్ పౌరులు, పరిమిత మినహాయింపులు మరియు మినహాయింపులతో కూడిన వ్యాక్సినేషన్ స్థితితో సంబంధం లేకుండా హెల్త్ కేర్ సెట్టింగ్‌లు మరియు వయోజన ఖైదు మరియు జైలు ఫెసిలిటీల్లో మాస్క్ ధరించాల్సి ఉంటుంది. ప్రజలు ఈ ఆదేశాలను పాటించడానికి వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తారు; అయితే, వ్యాపారసంస్థలు వారి ఉద్యోగులు మరియు ఖాతాదారులు దీనిని అమలు చేసేందుకు కూడా బాధ్యత వహిస్తాయి. అదనపు సమాచారానికి దయచేసి ఆదేశాలను చూడండి.

## ఫెడరల్ ఆర్డర్

పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఆవశ్యకతలను Centers for Disease Control and Prevention order (సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) లో కనుగొనవచ్చు (ఇంగ్లీష్ మాత్రమే). ఈ ఆదేశం ప్రకారంగా విమానాలు, ఓడలు, ఫెర్రీలు, రైళ్లు, సబ్‌వేలు, బస్సులు, టాక్సీలు మరియు రైడ్-షేర్లతో సహా అన్ని ప్రజా రవాణా మరియు రవాణా హబ్‌ల్లో ప్రయాణీకులు మాస్క్ ధరించడం అవసరం. ప్యాసింజర్‌లు అందరూ కూడా ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు మరియు ప్రయాణ సమయంలో విధిగా మాస్క్ ధరించేలా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఆపరేటర్‌లు చూడాలి. మరింత సమాచారాన్ని చట్టపరమైన అధికారుల కొరకు CDC వెబ్‌పేజీ లో కనుగొనవచ్చు (ఇంగ్లీష్ మాత్రమే).

CDC ప్రకారం పబ్లిక్ లేదా ప్రైవేట్ K-12 స్కూలు సిస్టమ్‌లు లేదా ఎర్లీ కేర్ మరియు ఎడ్యుకేషన్/చైల్డ్ కేర్ (ECE) ప్రోగ్రామ్‌ల ద్వారా నిర్వహించే బస్సులు లేదా వ్యాన్‌ల్లో మాస్క్‌ని ధరించాల్సిన అవసరం లేదు. వారి విచక్షణ మేరకు, స్కూలు సిస్టమ్‌లు మరియు ECE ప్రోగ్రామ్‌లు బస్సులు లేదా వ్యాన్‌ల్లో వ్యక్తులు మాస్క్‌లు ధరించాలని ఎంచుకోవచ్చు. బస్సు రవాణాపై మరింత సమాచారం కొరకు DOH K-12 స్కూల్స్, చైల్డ్ కేర్, ఎర్లీ లెర్నింగ్, యూత్ డెవలప్‌మెంట్, మరియు డే క్యాంప్ ప్రోగ్రామ్‌ల్లో కోవిడ్-19 వ్యాప్తిని నిరోధించడానికి ఆవశ్యకతలు మరియు మార్గదర్శనం (తెలుగు) చూడండి.

## వాషింగ్టన్ స్టేట్ గవర్నర్ ప్రకటన

ఖాతాదారులు మరియు ఉద్యోగులు పాల్గొంచుకునే వ్యాపారాల కొరకు బాధ్యతలు మరియు ఆకాంక్షలపై సమాచారం గవర్నర్ ప్రకటన 20-25.19 కోవిడ్-19 వాషింగ్టన్ రెడీ (ఇంగ్లీష్ మాత్రమే) మరియు ప్రకటన 21-08 – భద్రత వర్కర్‌లు (ఇంగ్లీష్ మాత్రమే) లో జాబితా చేశారు.

## వాషింగ్టన్ స్టేట్ లేబర్ మరియు ఇండస్ట్రీ మరియు గవర్నర్ ప్రకటన

పైన జాబితా చేసిన గవర్నర్ ప్రకటన ప్రకారంగా చాలా పనిప్రాంతాల్లో మాస్క్‌లు అవసరం కానప్పటికీ, ఒకవేళ వారు ఎంచుకున్నట్లయితే ప్రైవేట్ వ్యాపారాలకు ఇంకా మాస్క్‌లు అవసరం కావొచ్చు. దయచేసి ఆయా ప్రాంతాల్లోని నిబంధనలను గౌరవించండి. అదనంగా, గవర్నర్ సేఫ్ వర్కర్స్ ప్రకటన (ఇంగ్లీష్ మాత్రమే), నిర్ధిష్ట ఆరోగ్య ప్రమాదాలు ఉన్న లేదా తీవ్రమైన కోవిడ్-19 ప్రమాదం ఉన్న వ్యక్తులతో నివసించే కొంతమంది ఉద్యోగులు ఇప్పటికీ మాస్క్‌లు ధరించాల్సి రావొచ్చు లేదా ఎంచుకోవాల్సి రావొచ్చు; కార్మికులకు తమను, తమ కుటుంబాలను మరియు వారి కమ్యూనిటీలను రక్షించుకోవడానికి మాస్క్ ధరించే హక్కు ఉంటుంది. 2021లో లెజిస్లేచర్ సబ్స్టిట్యూట్ సెనేట్ బిల్లు 5254ను ఆమోదించింది, ఇది ప్రజారోగ్య అత్యవసర సమయంలో మాస్క్ ధరించే కార్మికుడి హక్కును కాపాడుతుంది, ఈ రక్షణ ఇప్పుడు Revised Code of Washington (RCW, సవరించబడ్డ వాషింగ్టన్ కోడ్) 49.17.485 (ఇంగ్లీష్ మాత్రమే) వద్ద క్రోడీకరించబడింది.
మరింత సమాచారం కొరకు, దయచేసి కోవిడ్-19 నిరోధించడానికి L&I ఆవశ్యకతలు మరియు మార్గదర్శకాలు (ఇంగ్లీష్ మాత్రమే) మరియు వర్కర్ ఫేస్ కవరింగ్ మరియు మాస్క్ ఆవశ్యకతలకు సంబంధించిన కోవిడ్-19 సాధారణ ప్రశ్నలు (ఇంగ్లీష్ మాత్రమే) చూడండి.

### స్థానిక ప్రజారోగ్య సంస్థలు మరియు అధికారులు

వారి పరిధిలో వ్యాధి వ్యాప్తిని నియంత్రించడం, నిరోధించడానికి ఆరోగ్య ఆదేశాలను జారీ చేసేందుకు స్థానిక ఆరోగ్య అధికారులకు అధికారం ఉంటుంది. ఈ ఆదేశాలు రాష్ట్రవ్యాప్త ఆదేశాల కంటే మరింత కఠినంగా ఉండవచ్చు, అయితే తక్కువ కఠినంగా ఉండవు. స్థానిక ఆరోగ్య సంస్థలతో చెక్ చేయండి (ఇంగ్లీష్ మాత్రమే), ఆ ప్రాంతంలో అన్ని ఆరోగ్య ఆదేశాలను పాటించండి.

### సిఫారసులు

ఈ సమయంలో నిర్దిష్ట సెట్టింగుల్లో మాస్క్ వాడకానికి మిగిలి ఉన్న ఆవశ్యకతలను పై సమాచారం పేర్కొన్నప్పటికీ, ఈ క్రింది సమాచారం పరిశీలన కోసం సాధారణ ప్రజారోగ్య సిఫార్సులను వివరిస్తుంది.

#### రద్దీగా ఉండే నాన్-హెల్త్‌కేర్ సెట్టింగ్‌ల కొరకు మాస్కింగ్ సిఫారసులు

దిగువ సెట్టింగ్‌ల్లో సాధ్యమైనప్పుడు ఇండోర్ మాస్క్ ఉపయోగించడం సిఫారసు చేయబడింది. సెక్టార్-నిర్ధిష్ట మార్గదర్శకత్వాన్ని దయచేసి కింద చూడండి.

- హోమ్‌లెస్ సర్వీస్ ప్రొవైడర్ (ఇంగ్లీష్ మాత్రమే)
- కమర్షియల్ మ్యారిటైమ్ సెట్టింగ్ (ఇంగ్లీష్ మాత్రమే)(ఉదా., వాణిజ్య సముద్ర ఆహార నౌకలు (ఇంగ్లీష్ మాత్రమే), కార్గో షిప్‌లు, క్రూసీ షిప్‌లు)
- జనసమ్మర్ధంగా ఉండే పనిప్రాంతం (ఇంగ్లీష్ మాత్రమే) గోదాములు, ఫ్యాక్టరీలు మరియు ఫుడ్ ప్యాకేజింగ్ మరియు మాంసం ప్రాసెసింగ్ ఫెసిలిటీలు వంటి పని స్వభావం కారణంగా సామాజిక దూరం సాధ్యం కాని రద్దీగా ఉండే వర్క్ సెట్టింగ్
- వర్క్ రిలీజ్ ఫెసిలిటీస్, ట్రాన్సిషనల్ హౌసింగ్, జువెనైల్ రిహాబిలిటేషన్ లేదా డిటెన్షన్ ఫెసిలిటీలు, మరియు తాత్కాలిక వర్కర్ హౌసింగ్‌తో సహా రద్దీగా ఉండే జీవించే ప్రదేశాలు (బెడ్‌రూమ్‌లు మినహాయించి)
- వయోజనుల జైళ్లు, వయోజన కారాగారాలు, జువెనైల్ రిహాబిలిటేషన్ ఫెసిలిటీలు, లేదా జువెనైల్ డిటెన్షన్ ఫెసిలిటీల్లో ఉన్న వ్యక్తుల ను ఖైదు చేసిన సెట్టింగ్‌ల్లోని లోపలి ప్రదేశాలు (ఉదా. కోర్టు గదులు).

పై సెట్టింగ్‌ల్లో నివసించే లేదా పనిచేసే వ్యక్తులు ఈ సెట్టింగ్‌ల్లో లేనప్పుడు సాధారణ ప్రజానీకం వలే అదే సిఫారసులను పాటించాలి (ఉదా. కమ్యూనిటీలో ఉన్నప్పుడు). వ్యాధి ప్రబలడం వంటి నిర్ధిష్ట పరిస్థితుల్లో మాస్క్ ఉపయోగించాలని ప్రజారోగ్య అధికారులు అభ్యర్థించవచ్చు.

ప్రజలు గుమిగూడే ఆరోగ్య సంరక్షణేతర సంస్థలకు (వ్యాపారాలు మరియు సంస్థలు వంటివి) వారి ఫెసిలిటీల్లో మాస్క్‌లు అవసరం కావొచ్చు. ఈ సంస్థలు తమ సెట్టింగ్‌లో మాస్క్‌లు అవసరమా లేదా అని నిర్ణయించేటప్పుడు దిగువ పేర్కొన్న అన్ని కారకాలను పరిగణనలోకి తీసుకోవాలి:

- సెట్టింగ్‌లో వ్యక్తుల నిస్సహాయత లేదా దుర్బలత
    - కొవిడ్-19 వ్యాక్సిన్‌లపై అప్ టూ డేట్‌గా లేని వ్యక్తులు కొవిడ్-19 బారిన పడటానికి మరియు తీవ్రమైన వ్యాధి అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది
    - నిర్దిష్ట వైద్య పరిస్థితులు ఉండే వ్యక్తులకు తీవ్రమైన కొవిడ్-19 వ్యాధి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.
- సెట్టింగ్‌లో వెంటిలేషన్ నాణ్యత - HVAC సిస్టమ్‌లతో మరియు లేకుండా ఉండే రెండు ఫెసిలిటీలతో సహా, సమాచారం మరియు వెంటిలేషన్ ఆప్షన్‌ల కొరకు కొవిడ్-19 వ్యాప్తిని తగ్గించడానికి వెంటిలేషన్ మరియు గాలి నాణ్యత(wa.gov) (ఇంగ్లీష్ మాత్రమే) మరియు భవంతుల్లో వెంటిలేషన్ | CDC చూడండి
- సెట్టింగ్‌లో ప్రజాలు సామాజిక దూరం పాటించే సామర్థ్యం
- సెట్టింగ్‌లో కొవిడ్-19 అనుమానిత లేదా ధృవీకరించిన వ్యాప్తి – జనసమ్మర్ధంగా ఉండే నాన్ హెల్త్ కేర్ సెట్టింగ్‌లో వ్యాప్తి చెందినప్పుడు ఇండోర్ మాస్క్‌లు వాడాలని బలంగా సిఫారసు చేస్తున్నారు.

- కమ్యూనిటీ స్థాయిల్లో వ్యాధి అధికంగా ఉన్నప్పుడు, CDC మరియు DOHలు వ్యాక్సినేషన్ స్థితితో సంబంధం లేకుండా ప్రజలందరూ కూడా ఇండోర్‌ల్లో మాస్క్‌లు ధరించాలని సిఫారసు చేస్తున్నాయి. CDC కొవిడ-19 కమ్యూనిటీ లెవల్స్ చూడండి.

వారు మాస్క్ ధరించాలని అనుకుంటే, ఈ సంస్థలు వారిని ధరించకుండా నిరుత్సాహపరచరాదు. వ్యక్తిగత మాస్కింగ్ ఆవశ్యకతలు మరియు రిస్క్ ఆధారిత పరిగణనల కొరకు క్రింద చూడండి

### వ్యక్తిగత మాస్క్ ఆవశ్యకతలు

రోగలక్షణాలున్న, పాజిటివ్‌గా టెస్ట్ చేసిన, లేదా కొవిడ్-19 ఉన్న ఎవరితోనైనా ఎక్స్‌ప్లోజ్ అయినవారు, కొవిడ్-19కు మీరు పాజిటివ్‌గా టెస్ట్ చేయబడితే ఏమి చేయాలి (ఇంగ్లిష్ మాత్రమే), కొవిడ్-19 ఉన్న ఎవరితోనైనా సంభావ్యంగా ఎక్స్‌ప్లోజ్ అయితే ఏమి చేయాలి (ఇంగ్లిష్ మాత్రమే), మరియు కొవిడ్-19 రోగలక్షణాల డెసిషన్ ట్రీలు కు అనుగుణంగా మాస్క్ ధరించాలి. వారు ఉండే సెట్టింగ్ కొరకు అవసరమైతే వ్యక్తులు విధిగా మాస్క్ ధరించాలి. సమాచార ఆవశ్యకతల కొరకు ప్రస్తుత ఆదేశాలు మరియు ఆరోగ్య ఆదేశాలు చూడండి.

పై పరిస్థితులు వర్తించనప్పటికీ, వ్యక్తిగత లేదా కమ్యూనిటీ స్థాయి ప్రమాదం ఆధారంగా మాస్క్‌ని ధరించవచ్చు. మాస్క్ ధరించాలా లేదా అని నిర్ణయించుకునేటప్పుడు, వ్యక్తులు ఈ దిగువ కారకాలను పరిగణనలోకి తీసుకోవాలి:

- వ్యక్తిగత వ్యాక్సినేషన్ స్థితి, కుటుంబం, స్నేహితులు మరియు వారికి చుట్టూ ఉండే ఇతరుల వ్యాక్సినేషన్ స్థితి - కొవిడ్-19 వ్యాక్సిన్‌లపై అప్ టూ డేట్‌గా లేని వ్యక్తులు కొవిడ్-19 బారిని పడటానికి మరియు తీవ్రమైన వ్యాధి అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుంది
- తీవ్రమైన కొవిడ్-19 వ్యాధిని ప్రమాదాన్ని పెంచే వ్యక్తిగత వైద్య పరిస్థితులు మరియు కుటుంబం, స్నేహితులు, మరియు వారి చుట్టూ ఉండే వారి వైద్య పరిస్థితులు
- మీరు ఉండే సెట్టింగ్ లక్షణాలు (ఉదా. జనసమ్మర్థం, గాలివెలుతురు సక్రమంగా లేకపోవడం)
- కమ్యూనిటీ స్థాయిల్లో వ్యాధి అధికంగా ఉన్నప్పుడు, CDC మరియు DOHలు వ్యాక్సినేషన్ స్థితితో సంబంధం లేకుండా ప్రజలందరూ కూడా ఇండోర్‌ల్లో మాస్క్‌లు ధరించాలని సిఫారసు చేస్తున్నాయి. CDC కొవిడ-19 కమ్యూనిటీ లెవల్స్ చూడండి.

## కొవిడ్-19కు సంబంధించిన మరింత సమాచారం, మరిన్ని వనరులు

వాషింగ్టన్‌లో ప్రస్తుత కొవిడ్-19 పరిస్థితి (తెలుగు), గవర్నర్ ఇన్‌స్లే ప్రకటనలు (ఇంగ్లిష్ మాత్రమే), రోగలక్షణాలు (ఇంగ్లిష్ మాత్రమే), ఇది ఏవిధంగా వ్యాప్తి చెందుతుంది (ఇంగ్లిష్ మాత్రమే), మరియు వ్యక్తులు ఎలా మరియు ఎప్పుడు టెస్ట్ చేయించుకోవాలి (ఇంగ్లిష్ మాత్రమే) పై అప్‌డేట్‌లను పొందండి. మరింత సమాచారం కొరకు మా తరచుగా అడిగే ప్రశ్నలు చూడండి (ఇంగ్లిష్ మాత్రమే).

ఒక వ్యక్తి జాతి/తెగ లేదా జాతీయత అనేవి వాటికవిగా కొవిడ్-19 వలన వారికి ఎక్కువ ప్రమాదాన్ని కలిగించవు. అయితే, శ్వేతేతర వర్ణాలవారు కోవిడ్-19 వలన అసమ నిష్పత్తిలో ప్రభావితం అవుతున్నట్టు డేటా తెలుపుతున్నది. ఇందుకు జాత్యాధికృత, ప్రత్యేకించి, వ్యవస్థీకృత జాత్యాధికృత ఫలితాలు కారణం. వీటివలన కొన్ని బృందాలకు తమను తాము, తమ సామాజిక బృందాలను కాపాడుకునే అవకాశాలు స్వల్పంగా ఉంటున్నాయి. అపోహలు అస్వస్థతకు విరుద్ధంగా పోరాడటానికి సాయపడవు (ఇంగ్లిష్ మాత్రమే). పుకార్లు మరియు తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా ఉండటానికి ఇతరులతో ఖచ్చితమైన సమాచారాన్ని పంచుకోండి.

- WA స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ 2019 నోవెల్ కరోనావైరస్ అవుట్‌బ్రేక్ (కొవిడ్-19) (తెలుగు)
- WA స్టేట్ కరోనా వైరస్ ప్రతిస్పందన (కొవిడ్-19) (తెలుగు)
- మీ స్థానిక హెల్త్ డిపార్ట్‌మెంట్ లేదా డిస్ట్రిక్ట్‌ని కనుగొనండి (ఇంగ్లిష్)
- CDC కరోనా వైరస్ (కొవిడ్-19) (ఇంగ్లిష్ మాత్రమే)
- యాక్సెస్ చేసుకోగల, వినికిడి లోపం ఉండేవారికి స్నేహపూర్వకమైన ఫేస్ మాస్క్ (HSDC) (ఇంగ్లిష్ మాత్రమే)

**మరిన్ని ప్రశ్నలు ఉన్నాయా?** మా కోవిడ్-19 సమాచార హాట్‌లైన్‌కు కాల్ చేయండి: **1-800-525-0127**

సోమవారం – 6 a.m. నుంచి 10 p.m., మంగళవారం – ఆదివారం మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో (ఇంగ్లిష్ మాత్రమే), 6 a.m. నుంచి 6 p.m. దుబాషీ సర్వీసుల కొరకు, వారు సమాధానం ఇచ్చినప్పుడు # **ప్రెస్ చేయండి** మరియు మీ భాషను పేర్కొనండి**.** మీ ఆరోగ్యానికి సంబంధించిన, కొవిడ్-19 పరీక్ష లేదా పరీక్ష ఫలితాల గురించిన ప్రశ్నల కోసం, దయచేసి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించేవారిని సంప్రదించండి.

ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మెట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులు లేదా వినటం కష్టం అయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ చేయండి.

## అనుబంధం A: పదకోశం

**హెల్త్ కేర్ సెట్టింగ్**

Secretary of Health's Mask Order (సెక్రటరీ ఆఫ్ హెల్త్ యొక్క మాస్క్ ఆదేశాలు) (ఇంగ్లీష్ మాత్రమే) ప్రకారంగా, హెల్త్ కేర్ సెట్టింగ్‌లు మరియు దీర్ఘకాలిక సంరక్షణ సెట్టింగ్‌లు కొన్ని మినహాయింపులతో, వ్యక్తులకు వ్యక్తిగతంగా ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి ప్రాథమికంగా ఉపయోగించే ఏదైనా పబ్లిక్ లేదా ప్రయివేట్ సెట్టింగ్‌లు. హాస్పిటల్ వంటి ఆరోగ్య సంరక్షణసేవలు అందించడానికి ప్రాథమికంగా ఉపయోగించే ఫెసిలిటీ లోపల ఉన్నట్లయితే, అప్పుడు, మినహాయింపులు మరియు ఫేస్ కవరింగ్ ఆదేశంలోని మినహాయింపులకు లోబడి, ఫెసిలిటీ అంతటా కూడా విధిగా ఫేస్ కవరింగ్‌లు ధరించాలి. కిరాణా స్టోరులోపల ఫార్మసీ లేదా స్కూలు నర్సు ఆఫీసు, హెల్త్ కేర్ సెట్టింగ్ లేదా ఫెసిలిటీ యొక్క ఇతర ప్రాంతాలు కాకుండా ఆరోగ్య సంరక్షణ అందించడానికి ప్రాథమికంగా ఉపయోగించే ప్రాంతాలతో సహా దీర్ఘకాలిక సంరక్షణ సెట్టింగ్‌లు వంటి మరో ఉద్దేశ్యం కొరకు ప్రాథమికంగా ఉపయోగించే ఫెసిలిటీ లోపల ఉన్నట్లయితే. మినహాయింపులు మరియు ఫేస్ కవరింగ్ ఆదేశాల్లోని మినహాయింపులకు లోబడి, ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రాథమికంగా ఉపయోగంచే ప్రాంతాల్లో ఫేస్ కవరింగ్‌లను విధిగా ధరించాలి. దిగువ మినహాయించనట్లయితే, హెల్త్ కేర్ ప్రొఫెషనల్ క్రెడెన్షియల్ ఆవశ్యకతలు (ఇంగ్లీష్ మాత్రమే) జాబితాలో జాబితా చేసిన వ్యక్తులతో సహా క్రెడెన్షియల్స్ ఉన్న హెల్త్ కేర్ ప్రొవైడర్‌లు, అదేవిధంగా క్రెడెన్షియల్ లేకుండా ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి చట్టం ద్వారా అనుమతించిన వ్యక్తులు ఉంటారు. **ఆరోగ్య సంరక్షణ నిపుణులకు అదనంగా, ఉద్యోగులు మరియు సందర్శకులు అందరూ కూడా, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో ఉన్నప్పుడు మాస్క్ ధరించాల్సి ఉంటుంది.**

హెల్త్ కేర్ సెట్టింగ్‌లు మరియు దీర్ఘకాలిక సంరక్షణ సెట్టింగ్‌ల నాన్ ఎక్స్‌క్లూజివ్ జాబితా దిగువన ఇవ్వబడింది:

- ఆసుపత్రులతో సహా అయితే వాటికే పరిమితం కాకుండా అక్యుట్ కేర్ ఫెసిలిటీలు;
- దీర్ఘకాలిక అక్యూట్ కేర్ ఫెసిలిటీలు;
- ఇన్‌పేషెంట్ రిహాబిలిటేషన్ ఫెసిలిటీలు;
- మూల్యాంకనం మరియు చికిత్సా ఫెసిలిటీలు, నివాసిత చికిత్సా ఫెసిలిటీలు, సురక్షిత డీటాక్స్ ఫెసిలిటీలతో సహా అయితే వాటికే పరిమితం కాకుండా ఇన్‌పేషెంట్ ప్రవర్తనాత్మక హెల్త్ ఫెసిలిటీస్.
- నర్సింగ్ హోమ్‌లు, అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీలు, వయోజన ఫ్యామిలీ హోమ్‌లు, సర్టిఫైడ్ కమ్యూనిటీ రెసిడెన్షియల్ సర్వీస్‌లు, సపోర్టులు అందించే సెట్టింగ్‌లు, మరియు మెరుగైన సర్వీస్ ఫెసిలిటీస్ సహా, అయితే వీటికే పరిమితం కాకుండా రెసిడెన్షియల్ లాంగ్ టర్మ్ కేర్ ఫెసిలిటీస్;
- మొబైల్ క్లినిక్‌లు లేదా హెల్త్‌కేర్‌ని అందించే ఇతర వాహనాలు;
- డయాలిసిస్ సెంటర్‌లు, ఫిజిషియన్ ఆఫీస్‌లు, ప్రవర్తనాత్మక హెల్త్ ఫెసిలిటీలతో (సైక్రియాటిస్ట్‌లు, మానసిక ఆరోగ్య కౌన్సిలర్‌లు, మరియు మాదక ద్రవ్యాల వినియోగ రుగ్మత నిపుణులతో సహా) అయితే వీటికే పరిమితం కాకుండా అవుట్‌పేషెంట్ ఫెసిలిటీలు;
- డెంటల్ మరియు డెంటల్ స్పెషాలిటీ పెసిలిటీలు;
- ఆప్టోమెట్రీ మరియు ఆప్తమాలజీ ఫెసిలిటీలు;
- ఫార్మసీలు (రిటైల్ ప్రాంతాలు చేర్చబడలేదు);
- మసాజ్ థెరపీ ఆఫీసులు (దీనిలో స్పాలు మరియు వెల్‌నెస్/ఫిట్‌నెస్ సెంటర్‌లు వంటి నాన్-హెల్త్ కేర్ సెట్టింగ్‌ల్లో మసాజ్‌లు నిర్వహించే నిర్ధారిత ప్రాంతాలు ఉంటాయి);
- కైరోప్రాక్టీస్ ఆఫీసులు;
- మిడ్ వైఫరీ(మంత్రసాని) విధానాలు మరియు స్టాండ్-ఎలోన్ జనన కేంద్రాలు;
- ఐసోలేషన్ మరియు/లేదా క్వారంటైన్ ఫెసిలిటీలు;
- అంబ్యులేటరీ సర్జికల్ ఫెసిలిటీలు;
- అర్జెంట్ కేర్ సెంటర్స్;
- హాస్పిక్ కేర్ సెంటర్‌లు; మరియు

- హోమ్ హెల్త్ కేర్, హోమ్ కేర్, వ్యక్తిగత సంరక్షణ, లేదా పెయిడ్ ప్రొవైడర్‌లు ద్వారా అందించే హాస్పిక్ కేర్ సర్వీస్‌ల సెట్టింగ్‌లు.

హెల్త్ కేర్ సెట్టింగ్‌లు మరియు దీర్ఘకాలిక కేర్ సెట్టింగ్‌ల్లో ఇవి చేర్చబడవు:

- నిర్ధారిత ఫస్ట్ ఎయిడ్ ప్రాంతాలు (హెల్త్ కేర్ సెట్టింగ్‌లు) వంటి హెల్త్ కేర్ సర్వీస్‌లను అందించడానికి ప్రాథమికంగా ఉపయోగించే ప్రాంతాలు కాకుండా, స్పోర్ట్స్ మరియు ప్రేక్షకులు ఉండే ఈవెంట్‌లు లేదా ఇతర సమావేశాలు జరిగే సెట్టింగ్‌లు (క్రెడెన్షియల్ అథ్లెటిక్ ట్రైనర్ లు ప్లేయర్ లకు సంరక్షణను అందిస్తున్నప్పుడు సహా);
- Department of Children, Youth & Families (DCYF, డిపార్ట్‌మెంట్ఆఫ్ చైల్డ్, యూత్ మరియు ఫ్యామిలీలు) నుంచి లైసెన్స్ పొందిన ప్రాథమికంగా హెల్త్ కేర్ సర్వీస్‌లను అందించని ఫోస్టర్ హోమ్‌లు;
- ప్రజలకు ఆరోగ్య సంరక్షణ అందించని రీసెర్చ్ ఫెసిలిటీస్;
- వెటర్నరీ హెల్త్ కేర్ సెట్టింగ్‌లు;
- జంతు సంరక్షణ ఏజెన్సీలు;
- లాభాపేక్ష లేని మానవ సొసైటీలు; మరియు
- సర్వీస్‌లను అందించే మెడికల్ మారిజువానా (గంజాయి) కన్సల్టెంట్‌లతో సహా, గంజాయి రిటైల్ అవుట్‌లెట్‌లు.

హెల్త్ కేర్ ఫెసిలిటీకి అవుట్‌డోర్‌ల్లో మాస్క్‌లు అవసరం అయితే, మీరు వారి వ్యాపార నిబంధనలకు కట్టుబడి ఉండాలి. మరింత సమాచారం కొరకు పైన ''రూల్స్ ఆఫ్ రూమ్''(పరిస్థితులకు తగ్గట్లుగా స్వంత నిబంధనలు) ని చూడండి. సోర్స్ కంట్రోల్ మార్గదర్శనం (ఇంగ్లీష్ మాత్రమే) మరియు నిర్దిష్ట హెల్త్ కేర్ ఫెసిలిటీల్లో సందర్శన మార్గదర్శనాలతో సహా సవిస్తరమైన మార్గదర్శనం కొరకు దయచేసి హెల్త్‌కేర్ సెట్టింగ్‌లో కొవిడ్-19 సంక్రామ్యతను నిరోధించడం (ఇంగ్లీష్ మాత్రమే) చూడండి.

**స్వంత నిబంధనలు ఏర్పరుచుకోవడం**

వ్యాపారాలు, ఆర్గనైజేషన్‌లు, ఫెసిలిటీలు, మరియు ఎస్టాబ్లిష్‌మెంట్‌ల్లో వారి ఎస్టాబ్లిష్‌మెంట్ లేదా ఫెసిలిటీలో మాస్క్‌లు ధరించడానికి వారి స్వంత నియమాలను రూపొందించే హక్కు ఉంటుంది. L&I ఆదేశాలు (ఇంగ్లీష్ మాత్రమే)లోని అన్ని ఆవశ్యకతలను వ్యాపారాలు పాటించాల్సి ఉంటుంది, సెక్రటరీ ఆఫ్ హెల్త్ మాస్క్ ఆదేశాలు (ఇంగ్లీష్ మాత్రమే) కంటే మరింత రక్షణాత్మకంగా ఉండటానికి సెట్టింగ్‌ల్లో (ఉదా. అవుట్‌డోర్‌లు) మాస్క్‌ల ఆవశ్యకతను ఎంచుకోవచ్చు.

కమ్యూనిటీలో వ్యాప్తిని పరిమితం చేయడానికి స్థానిక ప్రజారోగ్య అధికారులు మరింత రక్షణాత్మక మాస్క్ ఆదేశాలను కూడా జారీ చేయవచ్చు. ఈ నిబంధనలు సెక్రటరీ ఆఫ్ హెల్త్ మాస్క్ ఆదేశం (ఇంగ్లీష్ మాత్రమే) కంటే మరింత రక్షణాత్మకంగా ఉండవచ్చు, అయితే అవి తక్కువ రక్షణాత్మకంగా ఉండవు.

అదనంగా, కొంతమంది వ్యక్తులు, మాస్క్ ధరించాల్సి రావొచ్చు, లేదా ధరించాలని ఎంచుకోవచ్చు. స్టేట్ లేదా స్థానికంగా మాస్క్ అత్యావశ్యకత యాక్టివ్ గా లేనప్పటికీ, పబ్లిక్‌లో మార్పు ధరించాలని వారు ఎంచుకునే హక్కు ఉంటుంది. తమని, వారి కుటుంబాలను మరియు కమ్యూనిటీలను సంరక్షించడానికి మాస్క్ ధరించాలనే వారి ఎంపికను దయచేసి గౌరవించండి మీరు మాస్క్ ధరించాలని ఎంచుకుంటే, గుర్తింపు ఉద్దేశ్యాలు వంటి పరిస్థితుల్లో క్లుప్తంగా మాస్క్ తొలగించమని మిమ్మల్ని అడగవచ్చు అని గమనించండి.